## రెండవ పాఠం
## الدرس الثاني

### నజాసత్ రకాలు
### أنواع النجاسة

మలమూత్ర మార్గాల నుండి వెలువడే అశుద్ధత రకాలు:

(1) మలమూత్రం.

(2) 'వదీ': అది తెల్లటి చిక్కని ద్రవ పదార్థం. అది మూత్రము తరువాత వెలువడుతుంది.

(3) 'మజి': అది తెల్లటి జిగటగల పదార్థం. అది భార్యభర్తల సరసా- లాడడముతో, లేదా మనిషి కామాలోచనలో పడినప్పుడు వెల్తుంది.

(4) 'మనీ' (ఇంద్రియం, వీర్యం) శుభ్రమైనప్పటికీ, అది పచ్చిగా ఉన్నప్పుడు కడుగుట, ఎండిపోయినప్పుడు నలుచుట అభిలషణీయం.

(5) తినుట యోగ్యం కాని జంతువుల మలమూత్రం అపరిశుభ్రం. తినుట యోగ్యమైన జంతువుల మలమూత్రం అపరిశుభ్రం కాదు.

(6) బహిష్టు మరియు బాలంత రక్తస్రావం.

పైన చెప్పబడిన మలినాలు శరీరానికి, లేదా దుస్తులకు అంటినచో వాటిని దూరం చేయాలి మరియు కడగాలి.

అయితే కేవలం 'మజి' విషయంలో చిన్న మినహాయింపు ఉంది. అదేమిటంటే: అది అంటిన చోట కడగకుండా నీళ్ళు చల్లినా సరిపోవును.

### నజాసత్ ఆదేశాలు
### أحكام النجاسة

1- మనిషికి ఏదో ఒక పదార్థం అంటింది, కాని అది నజాసతేనా కాదా అనే నిర్థారణ చేయలేని స్థితిలో ఉన్నప్పుడు, దాని గురించి పరిశోధన చేసే అక్కర లేదు. అలాగే దాన్ని కడిగే అవసరం కూడా లేదు.

2- ఒక మనిషి నమాజు చేసిన తరువాత శరీరములో లేక తన దుస్తుల్లో నజాసత్ చూశాడు. దాని గురించి నమాజుకు ముందు తెలియదు, లేదా తెలిసు కాని మరచిపోయాడు. అలాంటప్పుడు అతని నమాజు అయినట్లే.

3- దుస్తుల్లో నజాసత్ పడిన స్థలం తెలియకుంటే, దాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఏ స్థలం అన్న అంచన గలదో దాన్నే కడగాలి. ఆ స్థలం గురించి అంచన వేయలేక పోతే పూర్తి బట్టని కడగాలి.